క్లుప్తంగా

జిల్లా జడ్జిని కలిసిన నూతన కార్యవర్గం



జిల్లా జడ్జి భీమారావును సత్కరిస్తున్న తిరుపతి న్యాయవాదుల సంఘం ప్రతినిధులు

తిరుపతి లీగల్: తిరుపతి న్యాయవాదుల అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్జి భీమారావును మర్యాద పూర్వకంగా చిత్తూరులో కలిసినట్లు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు టి.గోపిచంద్ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి కోర్టు ఆవరణలోని పలు సమస్యలను జిల్లా జడ్జి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లా జడ్జిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా జడ్జిని కలిసిన వారిలో న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు భవాని శంకర్, ప్రధాన కార్యదర్శి మార్టిన్, సంయుక్త కార్యదర్శి పి.మంజుల, మహిళా సభ్యురాలు వసుమతి, ఇతర న్యాయవాదులు ఉన్నారు.

శ్రీరామ నవమి శుభాకాంక్షలు



తుడా చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: రాష్ట్రంలో రామరాజ్యం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని తుడా చైర్మన్, వైఎస్ ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. సీఎం పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో కూడా శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

చెక్‌బౌన్స్ కేసులో మహిళకు జైలు

తిరుపతి లీగల్: చెక్‌బౌన్స్ కేసులో కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన చాముండేశ్వరికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ తిరుపతి మూడో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సంధ్యారాణి మంగళవారం తీర్పు చెప్పారు. తిరుపతి ఏఐఆర్ బైపాస్ రోడ్డుకు చెందిన డి.సంజయ్ నైకర్ వద్ద ఆమె నాలుగు లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. ఆ సొమ్ము చెల్లించే క్రమంలో ఆమె అతనికి ఓ చెక్కును ఇచ్చారు. అతను ఆ చెక్కును బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. దీంతో అతను కోర్టులో చాముండేశ్వరిపై చెక్‌బౌన్స్ కేసు దాఖలు చేశాడు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయమూర్తి ఆమెకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. చెక్కు సొమ్ము నాలుగు లక్షల రూపాయలను ఒక నెలలోపు చెల్లించాలని లేని ఎడల మరో మూడు నెలలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని న్యాయమూర్తి తీర్పులో పేర్కొన్నారు.

పోస్టల్ ద్వారా ఎపిక్ కార్డులు

తిరుపతి అర్బన్: కొత్తగా ఓటు నమోదు చేసుకున్నవారికి పోస్టల్ ద్వారా ఎపిక్ కార్డులు వస్తాయని.. ఒక వేళా అందకుంటే వాటిని బీఎల్వోల ద్వారా పంపిణీ చేస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. జిల్లాలో ఏడాది కాలంలో 3,37,130 ఎపిక్ కార్డులను జనరేట్ చేసినట్టు వెల్లడించారు. అలాగే బీఎల్వోల వద్ద పంపిణీకి 2,436 ఓటర్ కార్డులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. పోస్టల్‌శాఖ వద్ద పంపిణీ కోసం 60,868 ఓటర్ కార్డులు సిద్ధంగా ఉన్నట్టు పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

చంద్రగిరి: శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా సేనాధిపతి ఉత్సవం, మృత్సంగ్రహణం, మేదినిపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు నాంది పలుకుతూ బుధవారం ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణాన్ని పాంచరాత్ర ఆగమోక్తంగా ఆలయ అధికారులు నిర్వహించనున్నారు.

వాహన తనిఖీల్లో నగదు స్వాధీనం

తిరుపతి క్రైమ్: నగరంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా నగదు స్వాధీనం చేసుకున్న సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈస్ట్ సీఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. నగరంలోని కొర్లగుంట సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంలో కొర్లగుంటకు చెందిన ప్రసాద్ అనే వ్యక్తిని తనిఖీ చేశామన్నారు. ఈ తనిఖీలో రూ.3,35300 నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుకున్న నగదును ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో సీజ్ చేసి ఇన్‌కం టాక్స్ అధికారులకు అప్పగించామన్నారు.

శేషాచలంలో మంటలు

తిరుమల: తిరుమలలోని శేషాచలం అటవీ ప్రాంతంలో అకస్మాత్తుగా మంటలు వ్యాపించిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానిక కాకుల కోన సమీపంలోని అటవీ ప్రాంతంలో మంటలు వ్యాపించాయి. వేసవి కావడంతో మంటలు వ్యాపించినట్లు తెలుస్తోంది.

ఐదేళ్ల అభివృద్ధి ట్రైలర్ మాత్రమే..

- వైఎస్ఆర్ సీపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- ఉప్పొంగిన ఉత్సాహంతో యువత బైక్ ర్యాలీ
- ప్రతి గడపలో అపూర్వ ఆదరణ.. వెల్లువెత్తిన అభిమానం



బైక్ ర్యాలీలో పాల్గొన్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్ఆర్ సీపీ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంతోపాటు చంద్రగిరిని మరింత అభివృద్ధి చేయనున్నట్టు ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఆయనకున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నేతలు భౌతిక దాడులకు తెగపడడం దారుణమన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు పంచాయతీ, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని చైతన్యపురంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టి, గుమ్మడి కాయలతో దిష్టి తీసి, పూల వర్షం కురిపించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో యువత భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. బ్రాహ్మణపట్టు సర్పంచ్ నాగజ్యోతి సుబ్రమణ్యంరెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ల ద్వారా భారీ గజమాలలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, అవ్వాతాతలతో మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం సాగించారు. స్థానికులు మోహిత్‌రెడ్డితో మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కరోనా కాలంలో ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారని తెలియజేశారు. మా ఓటు మీకే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. పేదల తలరాతలు మార్పునకు కారణమైన ఫ్యాన్ గుర్తును మరువబోమని తెలియజేశారు. బ్రాహ్మణ పట్టు హరిజనవాడకు చెందిన రత్నం, ఆవుల వ్యాపారి.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, కరపత్రాన్ని అందించి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభ్యర్థించారు. మీకు ఏ ఇబ్బంది వద్దు.. మీసం మెలేసి చెబుతున్నా.. నా ఓటు జగనన్నకే.. ఎమ్మెల్యేగా మీకే వేస్తాను అంటూ భరోసా కల్పించారు.

నవరత్నాలతో వెలుగులు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఈ పథకాలతోనే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, అక్కచెల్లెమ్మలకు ఆసరా, అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ తదితర అనేక పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని తెలియజేశారు. ఈ ఎన్నికలను పేదల ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించేవిగా పరిగణించాలని ప్రజలకు వివరించారు. 99 శాతం హామీలు అమలు చేసి ఓట్లు అడగడానికి వచ్చామన్నారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటా అభివృద్ధి కొనసాగుతుందని వెల్లడించారు. వెన్నుపోటు, గాయపరచడం, అవమానించడం, కుట్రలు, కుతంత్రాలకు పాల్పడడం ప్రతిపక్ష నాయకుల నైజంగా పేర్కొన్నారు. మభ్యపెట్టే మాటలకు మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి బ్రాహ్మణపట్టు పంచాయతీ, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని చైతన్యపురంలో గడప గడపనా ప్రజలు అపూర్వ ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు నాగజ్యోతి సుబ్రమణ్యం రెడ్డి, రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ హేమావతి, ఎంపీటీసీలు యోగానందరెడ్డి, ఎంపీటీసీ ఇంద్రాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాతూరు ఢిల్లీబాబు, దొరస్వామి, పవన్ కుమార్, రామ్మూర్తి, కేశవులు, మునిరాజ రెడ్డి, మునస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



బ్రాహ్మణపట్టు, చైతన్యపురంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అవ్వాతాతలతో ఆప్యాయంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుమలవాసుల కష్టాలు తీర్చిన భూమన



భూమన కుటుంబానికి కృతజ్ఞతలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైఎస్ఆర్ సీపీ తిరుమల నేతలు

- ఐక్యతతో అభినయ్‌రెడ్డిని గెలిపించి రుణం తీర్చుకుంటాం

తిరుపతి కల్చరల్: యాత్రికులను నమ్ముకుని వ్యాపారమే జీవనంగా బతుకుతున్న తిరుమలవాసుల కష్టాలను తీర్చి ఆదరించిన ఘనత భూమన కుటుంబానిదని వైఎస్ఆర్ సీపీ తిరుమల అధ్యక్ష, కార్యదర్శులు చిన్నముని, శ్రీనివాస యాదవ్ తెలిపారు. మంగళవారం వారు ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. గతంలో షాపులపై దాడులు, వేధింపులతోపాటు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులను తిరుమలవాసులు ఎదుర్కొన్నారన్నారు. 30ఏళ్లుగా అనేక మంది నాయకులకు తమ సమస్యలు ఏకరవు పెట్టినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీంతో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలోని ఏడీ బిల్డింగ్ వద్ద నిరసనలు చేపట్టామన్నారు. తమ బాధలను గుర్తించిన అప్పటి ప్రతిపక్ష నేత భూమన కరుణాకరరెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే తిరుమలవాసుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు వైఎస్ ఆర్ సీపీ ప్రభుత్వం రావడంతో తమకు హామీ ఇచ్చిన మేరకు తమ షాపుల పేర్లు మార్పు చేయడం, హాకర్స్ లైసెన్స్‌లు ఇప్పించారన్నారు. అంతే కాక 19 సమస్యలు పరిష్కరించడంతోపాటు హామీ ఇవ్వని సమస్యలను కూడా తీర్చి తిరుమల నివాసులైన 800 మంది కుటుంబాలను ఆదరించారన్నారు. తిరుమలవాసులపై టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చూపిన చొరవ మరువలేనిదన్నారు. రానున్న ఎన్నికల్లో నిత్య కృషీవలుడు, అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న భూమన అభినయ్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిరుమల వైఎస్ ఆర్ సీపీ నేతలు ఎన్వీ సురేష్, జగదీష్, మురళి, కోలా సురేష్, కిరణ్, పవన్ పాల్గొన్నారు.

కూటమి బూటకపు మాటలు ప్రజలు నమ్మరు



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ

- అభివృద్ధి చేసిన అభినయ్‌కి గెలుపు తథ్యం
- వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ

తిరుపతి కల్చరల్: గతంలో ఎన్నడూ ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు రాజకీయ స్వార్థం కోసం బూటకపు మాటలు, హామీలు ఇస్తే ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ స్పష్టం చేశారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. తిరుపతిలో స్థానికంగా ఉన్నవారికి సీటు ఇవ్వాలని భీష్మించుకున్న వారందరూ పవన్ మధ్యవర్తిత్వంతో ఒక్కటై ప్రజలకు అబద్ధాలు చెప్పడం అవకాశవాదమని విమర్శించారు. ఎన్నికల నియమావళి ప్రకటించక ముందే టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి టీటీడీ ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాల పెంపు నిర్ణయాలను తీసుకొని అమలు చేశారని తెలిపారు. ఎంతో దూరదృష్టితో తిరుపతిని అభివృద్ధి చేస్తున్న భూమన అభినయ్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తద్వారా తమ ఉనికిని చాటుకోవడానికి టీడీపీ, జనసేన, బీజేపీ ప్రయత్నిస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం దుర్మార్గమన్నారు. సంక్షేమం, అభివృద్ధిని అందించిన వారికి ఎప్పుడు ప్రజలు అండగా నిలుస్తారని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపిస్తారని తెలిపారు. కార్పొరేటర్లు మునిరామిరెడ్డి, వెంకటరెడ్డి, నాయకులు దొరైరాజ్, మునిశేఖర్, సురేష్ రాయల్, మధుసూదన్‌రెడ్డి, రమణ, మధురాయల్, మాదనాయుడు, లింగం రమేష్ పాల్గొన్నారు.

దుష్ట కూటమి దుష్ప్రచారం



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు అజయ్‌కుమార్

- వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం నేతల ధ్వజం

తిరుపతి కల్చరల్: ఏనాడూ ప్రజా సంక్షేమాన్ని, తిరుపతి నగర అభివృద్ధిని పట్టించుకోని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి నేతలు కేవలం రాజకీయ లబ్ధి కోసమే దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని వైఎస్ఆర్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఎ.అజయ్‌కుమార్, పసుపులేటి సురేష్ ధ్వజమెత్తారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడారు. తిరుపతిలో ఏదైనా అభివృద్ధి పని చేపట్టినా, ప్రజల పక్షాన నిలిచి సంక్షేమ నిర్ణయాలు తీసుకున్నా అడుగడుగునా వక్ర బుద్ధితో కుట్ర రాజకీయాలతో అడ్డుకున్న చరిత్ర కూటమి నేతలదన్నారు. స్థానికేతరుడైన ఆరణి శ్రీనివాసులుకు తిరుపతి ప్రజలు ఎందుకు ఓటు వేయాలో కూటమి నేతలు చెప్పాలన్నారు. ఎన్నికల పోటీ ప్రచారంలో తాము ప్రజలకు ఏం చేస్తామో చెప్పకుండా అధికార పక్షంపై తప్పుడు ప్రచారమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తిరుపతి ప్రజలకు సంక్షేమాన్ని అందించే, అభివృద్ధిని కాంక్షించే భూమన కుటుంబాన్నే ప్రజలు గౌరవిస్తారన్న విషయాన్ని దుష్టకూటమి గుర్తించుకుంటే మంచిదని హితవు పలికారు. సమావేశంలో వైఎస్ ఆర్ సీపీ నేతలు కార్తీక్, సురేష్ రాయల్, శ్రీధర్ రాయల్, మాధవ నాయుడు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు నాటక రంగ దినోత్సవం



నటులను సత్కరిస్తున్న రంగస్థలి ప్రతినిధులు

తిరుపతి కల్చరల్: రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో తెలుగు నాటక రంగ దినోత్సవం వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశలింగం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి రంగస్థలి కళాకారులు ఘన నివాళులర్పించారు. అనంతరం నాటక కళకు సేవలు అందిస్తున్న రంగస్థలి నటులు డి.మునిక్రిష్ణారెడ్డి, డాక్టర్ ఆమూరి సుబ్రమణ్యం, పూడి కేశవులరెడ్డి, ఎస్.వెంకటస్వామిలను వీరేశలింగం పంతులు అవార్డులతో రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో సత్కరించారు. మునిరత్నం, కేఎస్.రాజా, పొన్నాల జేజిరెడ్డి, ఆర్ఎంఎస్.భాస్కర్, మునిరత్నాచారి, సుబ్రమణ్యంరెడ్డి, శంకరయ్య, వెంకట్రామయ్య, బీవీ.కేశవ రావు, టీవీ సీరియల్ నటీమణి రజిని పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

రామచంద్రాపురం: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తవేపకుప్పం, నెత్తకుప్పం గ్రామాల్లో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత, స్వేచ్ఛాయుత పోలింగే ధ్యేయంగా పోలీసు శాఖ పని చేస్తుందన్నారు. శాంతిభద్రలతకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌జీఎస్‌లో శ్రీరామరక్ష స్తోత్ర పారాయణం



కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు, ప్రముఖులు

తిరుపతి సిటీ: ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో శ్రీరామనవమిని పురస్కరించుకుని మంగళవారం శ్రీరామరక్ష స్తోత్ర పారాయణం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో సనాతన ధర్మాన్ని పెంపొందించి, భక్తి భావాన్ని కలిగించాలనే ప్రధాన ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. శ్రీరాముని గుణగణాలు విద్యార్థులు అలవర్చుకోవాలని కోరారు. పారాయణం తెలుగు, సంస్కృత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగిందన్నారు. అధ్యాపకులు డి.చంద్రకేశవులు, మాదన్న, కోటేశ్వరయ్య, పరమేశ్వర, వసంతకుమారి, శివకుమార్, పెద్దసంఖ్యలో విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



శ్రీసీతారామలక్ష్మణుడు, భరతుడు, హనుమంతుడి వేషధారణలో చిన్నారులు

తిరుపతి కల్చరల్: వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, హనుమంతుడి వేషధారణలో సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు విద్యతోపాటు మన పండుగల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో శ్రీరామ నవమి వేడుకలు చేపట్టామన్నారు. విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎస్.తులసీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అభివృద్ధితో చంద్రగిరిని ఆదర్శంగా నిలిపారు



మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'నియోజక వర్గంలో గత ఐదేళ్లుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం ... కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చి దేశానికే ఆదర్శంగా నిలబెట్టాం... ఈ ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరి భారతినగర్, ప్రశాంతినగర్, నాయి బ్రాహ్మణ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లిన ఆమె గత ఐదు సంవత్సరాలలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నిలబెట్టినట్టు తెలిపారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి ఆపద వచ్చినా.. పండుగొచ్చినా... కష్టమొచ్చినా ఆదుకున్నారని అన్నారు.

క్లుప్తంగా

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పాకాల: అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఎఫ్ఓ గుణశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఎస్వీఎస్ పాఠశాల ఆవరణలో అగ్ని ప్రమాదాలపై ఎంతఓ బాబ్జీ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే 08585–222101, 99637 36957 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది విశ్వనాథం, ఆనందనాయుడు, భాస్కర్, రామకృష్ణ, నాగార్జున, సురేంద్ర బాబు పాల్గొన్నారు.

చదువుతోపాటు నైపుణ్యాలు పెంపొందించుకోవాలి



విద్యార్థిని శిరీషకు సర్టిఫికెట్ అందిస్తున్న ప్రిన్సిపల్ మోహిద్దీన్ బాషా

పాకాల: ప్రస్తుత సమాజంలో విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహిద్దీన్ బాషా తెలిపారు. మంగళవారం స్థానిక కళాశాలలో 16వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన విశ్రాంత ప్రిన్సిపాళ్లు డాక్టర్ ఎస్ఎస్ మనోహర్‌నాయుడు, డాక్టర్ దామోదర్‌నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మన్యూనత భావాన్ని వదిలి పెట్టి ఏదైనా సాధించగలమనే ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు శ్రమించే తత్వాన్ని, తెలివైన పనితీరును అలవర్చుకోవాలన్నారు. యూనివర్సిటీ పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఎండోమెంట్ బహుమతులు అందజేశారు. అధ్యాపకులు మాసిలామణి, చిట్టి కళావతి, మోహన్ బెహారా, ఆదిశేకర్‌రెడ్డి, ఈశ్వర్‌బాబు, రమణమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధ్యతగా ఓటుహక్కు వినియోగించుకోవాలి




ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

రామచంద్రాపురం: 18 సంవత్సరాలు పైబడిన వారందరూ బాధ్యతగా తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని ఆర్ఐ కృష్ణమ్మ, మండల వ్యవసాయాధికారి స్రవంతి అన్నారు. మంగళవారం మండలంలోని సీరామాపురంలో ప్రజలకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వీఆర్ఏ వెంకటేష్, బీఎల్ఓలు, సూపర్‌వైజర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాములవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

చంద్రగిరి: శ్రీకోదండరామస్వామివారి ఆలయంలో ఏప్రిల్ 17 నుండి 25వ తేదీ వరకు జరుగనున్న బ్రహ్మోత్సవాలకు మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి పరివార దేవతలకు తిరుమంజనం నిర్వహించారు. అనంతరం సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా సేనాధిపతి ఉత్సవం, మృత్సంగ్రహణం, మేదినిపూజ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకోదండరామ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలకు నాంది పలుకుతూ బుధవారం ఉదయం 9.05 నుండి 10 గంటల మధ్య వృషభ లగ్నంలో ధ్వజారోహణాన్ని పాంచరాత్ర ఆగమోక్తంగా ఆలయ అధికారులు నిర్వహించనున్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



కవాతు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

రామచంద్రాపురం: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ చిరంజీవి తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తవేపకుప్పం, నెత్తకుప్పం గ్రామాల్లో పోలీసు బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత, స్వేచ్ఛాయుత పోలింగే ధ్యేయంగా పోలీసు శాఖ పని చేస్తుందన్నారు. శాంతిభద్రలతకు విఘాతం కలిగించే వారిపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మణపట్టు, తిరుచానూరు పంచాయతీల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అవ్వాతాతలతో ఆప్యాయంగా మాట్లాడుతున్న వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి









ఐదేళ్ల అభివృద్ధి ట్రైలర్ మాత్రమే...

- వైఎస్ఆర్ సీపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరు
- తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- ఉప్పొంగిన ఉత్సాహంతో యువత బైక్ ర్యాలీ
- ప్రతి గడపలో అపూర్వ ఆదరణ.. వెల్లువెత్తిన అభిమానం

తిరుపతి రూరల్: రాష్ట్రంలో ఐదేళ్ల వైఎస్ఆర్ సీపీ పాలనా కాలంలో జరిగిన అభివృద్ధి ట్రైలర్ మాత్రమేనని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంతోపాటు చంద్రగిరిని మరింత అభివృద్ధి చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. సంక్షేమ సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఆయనకున్న ప్రజాదరణ చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నేతలు భౌతిక దాడులకు తెగపడడం దారుణమన్నారు. మంగళవారం తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు పంచాయతీ, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని చైతన్యపురంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మహిళలు హారతులు పట్టి, గుమ్మడి కాయలతో దిష్టి తీసి, పూల వర్షం కురిపించారు. ఉప్పొంగిన ఉత్సాహంతో యువత భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. బ్రాహ్మణపట్టు సర్పంచ్ నాగజ్యోతి సుబ్రమణ్యం రెడ్డి, తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో క్రేన్ల ద్వారా భారీ గజమాలలను వేసి అభిమానాన్ని చాటుకున్నారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, అవ్వాతాతలతో మాట్లాడుతూ ఇంటింటి ప్రచారం సాగించారు. స్థానికులు మోహిత్‌రెడ్డితో మాట్లాడుతూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కరోనా కాలంలో ఆపద్బాంధవుడిలా ఆదుకున్నారని తెలియజేశారు. మా ఓటు మీకే తప్పకుండా వేస్తామని హామీ ఇచ్చారు. పేదల తలరాతలు మార్పునకు కారణమైన ఫ్యాన్ గుర్తును మరువబోమని తెలియజేశారు. బ్రాహ్మణ పట్టు హరిజనవాడకు చెందిన రత్నం, ఆవుల వ్యాపారి.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, కరపత్రాన్ని అందించి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అభ్యర్థించారు. మీకు ఏ ఇబ్బంది వద్దు.. మీసం మెలేసి చెబుతున్నా.. నా ఓటు జగనన్నకే.. ఎమ్మెల్యేగా మీకే వేస్తాను అంటూ భరోసా కల్పించారు.



భారీ ఎత్తున బైక్ ర్యాలీ

నవరత్నాలతో వెలుగులు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు. ఈ పథకాలతోనే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతుల కోసం రైతు భరోసా, అక్కచెల్లెమ్మలకు ఆసరా, అవ్వాతాతలకు రూ.3 వేలు పింఛన్ తదితర అనేక పథకాలను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేశారని ధైర్యంగా చెప్పగలుగుతున్నామని తెలియజేశారు. ఈ ఎన్నికలను పేదల ఐదేళ్ల భవిష్యత్‌ను నిర్ణయించేవిగా పరిగణించాలని ప్రజలకు వివరించారు. 99 శాతం హామీలు అమలు చేసి ఓట్లు అడగడానికి వచ్చామన్నారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటా అభివృద్ధి కొనసాగుతుందని వెల్లడించారు. వెన్నుపోటు, గాయపరచడం, అవమానించడం, కుట్రలు, కుతంత్రాలకు పాల్పడడం ప్రతిపక్ష నాయకుల నైజంగా పేర్కొన్నారు. మభ్యపెట్టే మాటలకు మోసపోవద్దని ప్రజలకు హితవు పలికారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి బ్రాహ్మణపట్టు పంచాయతీ, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని చైతన్యపురంలో గడప గడపనా ప్రజలు అపూర్వ ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు నాగజ్యోతి సుబ్రమణ్యం రెడ్డి, రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ హేమావతి, ఎంపీటీసీలు యోగానందరెడ్డి, ఎంపీటీసీ ఇంద్రాణి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు పాతూరు ఢిల్లీబాబు, దొరస్వామి, పవన్ కుమార్, రామ్మూర్తి, కేశవులు, మునిరాజ రెడ్డి, మునస్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

శ్రీరామ నవమి శుభాకాంక్షలు



తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

చంద్రగిరి: రాష్ట్రంలో రామరాజ్యం కొనసాగాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. సీఎం పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో కూడా శ్రీరామచంద్రుడి ఆశీస్సులతో అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆయన అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఆయన శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలియజేశారు.

మోహిత్ అన్నయ్యను ఆశీర్వదించండి

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నయ్యను ఆశీర్వదించాలని ఆయన తమ్ముడు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి కోరారు. మంగళవారం చిన్నగొట్టిగల్లులో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కొనసాగాలంటే జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. ఫ్యాను గుర్తుపై రెండు సార్లు రెండు యంత్రాలపై బటన్ నొక్కాలని గుర్తు చేశారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరించారు. చిన్నగొట్టిగల్లు పంచాయతీలో రూ.5 కోట్లు నిధులతో పలు అభివృద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అక్బర్, సర్పంచ్ మనోహర్, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బావాజీ, ఇర్షాద్, భాస్కర్, విజయ్‌కుమార్, అమర్‌నాథ్, రామయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి

అభివృద్ధితో చంద్రగిరిని ఆదర్శంగా నిలిపారు

- మోహిత్ రెడ్డిని ఆదరించండి.. అభివృద్ధి కొనసాగించండి
- ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి వెల్లడి

చంద్రగిరి: 'నియోజక వర్గంలో గత ఐదేళ్లుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం... కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చి దేశానికే ఆదర్శంగా నిలబెట్టాం... ఈ ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నాం' అని చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం చంద్రగిరి భారతినగర్, ప్రశాంతినగర్, నాయి బ్రహ్మణ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లిన ఆమె గత ఐదు సంవత్సరాలలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నిలబెట్టినట్లు తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదరించి ఆర్థికంగా ఆదుకుంటే, ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి ఆపద వచ్చినా.. పండుగొచ్చినా... కష్టమొచ్చినా ఆదుకున్నారని అన్నారు. కోట్ల రూపాయల నిధులతో ప్రతి పంచాయతీలో సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్‌లు, ధ్యాన మందిరాలు, జగనన్న సమావేశ మందిరాలు, సీసీ రోడ్లు, మరుగు కాలువలు, అండర్ డ్రైనేజీ పనులు, తారు రోడ్లు, గ్రావెల్ రోడ్డు పనులు చేశారని ఆమె వెల్లడించారు. నాడు–నేడు పథకంలో 70 శాతం పాఠశాలలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కరోనా సమయం, వరదల సమయంలో ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి దగ్గరుండి ఆదుకున్నారని ఆమె వెల్లడించారు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా చెవిరెడ్డి మార్కు అభివృద్ధి కనబడుతుందని... ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదరించిన చెవిరెడ్డి కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్రకుమార్‌రెడ్డి, జడ్పీటీసీ యుగంధర్‌రెడ్డి, సర్పంచ్ రూపరామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మీతోనే..మీ మోహిత్ కార్యక్రమంలో పర్యటిస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

తిరుపతి కల్చరల్: వరదరాజ నగర్‌లోని విశ్వం టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, హనుమంతుడి వేషధారణలో సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విశ్వం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్.విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు విద్యతోపాటు మన పండుగల సంస్కృతి, సంప్రదాయాలను తెలియజేయాలనే ఉద్దేశంతో శ్రీరామ నవమి వేడుకలు చేపట్టామన్నారు. విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎస్.విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసీ విశ్వనాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జనంలోనే.. జనంతోనే..

- రెండేళ్ల క్రితమే గడపగడపకు మహాపాదయాత్ర చేపట్టిన మోహిత్‌రెడ్డి
- ఏడాది ముందు నుంచే ప్రచారంలోకి చెవిరెడ్డి కుటుంబం
- నాడు భర్త కోసం... నేడు కుమారుడి కోసం... చెవిరెడ్డి లక్ష్మి పాదయాత్ర
- గడప గడపకు వెళ్లిన ఎమ్మెల్యే తనయుడు హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డితోపాటు ఆయన కుటుంబ సభ్యులు జనంలోనే... జనంతోనే మమేకం అవుతున్నారు. ఎన్నికలతో సంబంధం లేకుండాఎమ్మెల్యే చెవిరెడ్డి తనయుడు, ప్రస్తుతం వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి రెండేళ్ల క్రితం నుంచే గడప గడపకు వెళ్లారు. నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో గడప గడపకు పాదయాత్రగా వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి నియోజకవర్గంలో వందల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులతోపాటు సేవా కార్యక్రమాలను వివరించారు. ఎన్నికలతో సంబంధం లేకుండా రెండేళ్ల క్రితమే మోహిత్‌రెడ్డి నియోజకవర్గాన్ని తన పాదయాత్రతో చుట్టేశారు. ప్రభుత్వం, పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని మోహిత్‌రెడ్డి ముందుండి విజయవంతం చేశారు. తుడా చైర్మన్‌గా నియమితులైన తర్వాత నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని సందర్శించారు. వారి అవసరాలను గుర్తించి, కోట్లాది నిధులతో అభివృద్ధి పనులను స్వయంగా పూర్తి చేయించారు. మీతోనే మీ మోహిత్... అంటూ వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించి ఎన్నికల నోటిఫికేషన్ ప్రారంభం కాకుండానే సుడిగాలి ప్రచారం ప్రారంభించారు.



తిరుపతి రూరల్‌లో జనంతో మమేకం అవుతున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

ప్రజలే కుటుంబం

తుడా చైర్మన్‌గా, తిరుపతి రూరల్ ఎంపీపీగా ప్రజల పక్షాన విస్తృత సేవలు అందించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పనితీరును గమనించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి ప్రమోషన్ ఇచ్చి ప్రతిష్టాత్మక ఒంగోలు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా ఎంపిక చేశారు. దీంతో మోహిత్‌రెడ్డి కోసం చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి, సోదరుడు హర్షిత్‌రెడ్డి, చిన్నమ్మ మంజుల, సోదరులు చెవిరెడ్డి ఆకాష్‌రెడ్డి, ధ్యానేష్‌రెడ్డి మండలానికి ఒకరు చొప్పున ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ సీపీ తరఫున ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే మోహిత్‌రెడ్డి మూడు సార్లు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రతి పంచాయతీని సందర్శించారు.



చంద్రగిరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి



బ్రాహ్మణపట్టు పంచాయతీలో ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి